**విలేకరులు కావలెను**

అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును. | కొత్త వారికి కూడా అవకాశం కల్పించబడును.

ఆసక్తి కలవారు సంప్రదించగలరు

జి. వెంకటేశ్వర్లు సెల్: 9849 128 915



# నవభారత్

జాతీయ తెలుగు దినపత్రిక

Click Here E - PAPER

మంగళవారం 12 - 08 - 2025 | హైదరాబాద్ | అల్లంనేని శేషగిరిరావు | సంపుటి: 19 | సంచిక: 287 | పేజీలు : 12 | వెల : 2/-


## రాజగోపాల్ రెడ్డికి అందుకే మంత్రి పదవి దక్కలేదు..



హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీలోనేకాదు, స్టేట్ పాలిటిక్స్‌ను తన వ్యాఖ్యలతో రచ్చరేపుతున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సంచలన వ్యాఖ్యలు చేశారు. హైకమాండ్ ఆయనకు పదవిపై ఇచ్చిన హామీ నిజమేనంటూ.. టీవీ9 క్రాస్ ఫైర్‌లో అసలు విషయాన్ని బయటపెట్టారు. కేబినెట్ కూర్పులో పరిస్థితుల దృష్ట్యా రాజగోపాల్‌రెడ్డికి అవకాశం దక్కలేదంటూ భట్టి విక్రమార్క తెలిపారు. అలాగే.. తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం హాట్ టాపిక్ అయిన అనేక అంశాలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క 9 క్రాస్ ఫైర్‌లో మాట్లాడారు.. కక్ష సాధింపు రాజకీయాల ఆరోపణల నుంచి పార్టీ అంతర్గత విషయాల వరకు

2లో

### విద్యార్థులు సంబరపడే శుభవార్త..

## వరుసగా 3 రోజులు పాఠశాలలు బంద్



హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి

ఈ ఆగస్ట్ నెలలో విద్యార్థులు సంబరపడే శుభవార్తలే ఉంటున్నాయి. ఇటీవల వరుసగా సెలవులు అందుకున్నే విద్యార్థులు.. ఇప్పుడు వరుసగా మరో మూడు రోజుల పాటు సెలవులను ఆస్వాదించనున్నారు. ఈ సెలవుల్లో కుటుంబ సభ్యులతో కలిసి టూర్‌కు ప్లాన్ చేసుకోవచ్చు. విద్యార్థులకే కాదండోయ్.. ఉద్యోగులకు కూడా సెలవులు రానున్నాయి. అందుకే ఉద్యోగులు తమ పిల్లలతో కలిసి ఎంజాయ్ చేసేందుకు ఎక్కడైనా టూర్ ప్లాన్ చేసుకోవచ్చు. ఇక ఆగస్టు 11 నుంచి

2లో



# అవసరమైతే తప్ప బయటకు రాకండి..!

హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి

నగరంలో భారీ వర్షం కురుస్తోంది. నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం దంచికొడుతుంది. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, పంజాగుట్ట, అమీర్‌పేట్, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, మూసాపేట్‌లో భారీ వర్షం పడుతుంది. కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్‌లో మోస్తారు వర్షం కురుస్తున్నట్లు సమాచారం. వర్షాలతో ఎక్కడికక్కడ మెట్రో స్టేషన్లు కిక్కిరిసిపోయాయి. రహదారులన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. వర్షాల నేపథ్యంలో మాన్సూన్ బృందాలు అప్రమత్తమయ్యాయి. హైదరాబాద్‌లో మూడురోజులుగా వరుణుడు విశ్వరూపం చూపిస్తున్నాడు. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరోసారి అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో అల్పపీడనం నేపథ్యంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.. ఈ క్రమంలో హైదరాబాద్ నగరవాసులకు పోలీసులు అలర్ట్ జారీ చేశారు.. నగర వాసులు మరోసారి కుండపోతకు సిద్ధం కావాలని.. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు అలర్ట్ జారీ చేశారు. రాగల 24 గంటలు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి రాత్రి 11 వరకు మోస్తరు నుంచి భారీ వర్షాలు ఉరుములు మెరుపులతో కురిసే అవకాశం ఉంది.

హైదరాబాద్ నగరంలోని చాలా ప్రాంతాల్లో 25మీమీ నుంచి 55 మీమీ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది.. రాత్రి 11గంటల నుంచి మంగళవారం ఉదయం 8 గంటల వరకు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. సాయంత్రం వేళ ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని.. భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో వాహన దారులు ప్రణాళికలను రూపొందించుకుని.. ప్రయాణించాలని.. అప్రమత్తంగా ఉండాలని.. సైబరాబాద్ ట్రాఫిక్ పోలీస్ విభాగం సూచించింది.

చెట్ల కింద నిలబడొద్దు.. కాగా.. మధ్యాహ్నం వరకు వాతావరణం కాస్త పొడిగా ఉన్నా రాత్రి వరకు వాన దంచికొడుతుందని అధికారులు చెబుతున్నారు. అకస్మాత్తుగా వర్షం ప్రారంభమయ్యే అవకాశం ఉందని, బయటకు వెళ్లే వారు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసరం అయితేనే బయటకు వెళ్లాలని, వర్షం కురిసే సమయంలో భారీ హోర్డింగ్‌లు, చెట్ల కింద నిలబడొద్దని అధికారులు అలర్ట్ చేస్తున్నారు. ట్రాఫిక్ నిలిచిపోయే ప్రాంతాలను ముందుగానే తప్పించుకోవాలని, వాహనాలు తక్కువ లోతైన రోడ్లలో మాత్రమే నడపాలని జాగ్రత్తలు చెబుతున్నారు.

## హైడ్రాకు మార్షల్స్ షాక్..

### స్పందించిన రంగనాథ్



హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం జీతాలు తగ్గించడంపై హైడ్రా మార్షల్స్ ఆందోళన చేపట్టారు. విధులను బహిష్కరించి తమకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. దీంతో హైడ్రా కంట్రోల్ రూమ్ సేవలతోపాటు ట్రైనింగ్, ప్రజావాణి సేవలు నిలిచిపోయాయి. ఈ విషయంపై తాజాగా.. హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పందించారు. హైడ్రా మార్షల్స్ ఆందోళనపై ఆయన ఇవాళ(సోమవారం) మీడియాతో మాట్లాడారు. హైడ్రా మార్షల్స్ ఆందోళన టీ కప్పులో తుఫాను లాంటిదని కమిషనర్ రంగనాథ్ చెప్పుకొచ్చారు. జీవో ప్రకారం ఒక స్కేల్ జీతం విడుదల చేశారని తెలిపారు. హైడ్రాలో పనిచేస్తున్న వారి జీతాలు తగ్గే అవకాశం లేదని స్పష్టం చేశారు. చిన్న కన్ఫ్యూజన్‌తో మార్షల్స్ ఆందోళన చెందారని వివరించారు. అందరికి అర్థం అయ్యేలా వివరించామని పేర్కొన్నారు. వాళ్ళు కూడా సంతోష పడ్డారని చెప్పారు. హైడ్రాలో పని చేస్తున్న మార్షల్స్‌కి ఇంకా జీతం పెరుగుతుందని రంగనాథ్ వెల్లడించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ %డ% అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ కూడా.. జీతాలు పెంచే అంశంపై పరిశీలన చేస్తుందని తెలిపారు. హైడ్రా మార్షల్స్ పట్ల ఏ అధికారి అమర్యాదగా ప్రవర్తించినా

2లో

## పార్టీ విలీనంపై

## కేసీఆర్ అత్యవసర సమావేశం..!



హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి

ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ వేదికగా బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తన ముఖ్య అనుచరులతో వరుసగా సమా వేశాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమ వారం పార్టీ ముఖ్య నేతలు కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం కమిషన్ రిపోర్టుకు సంబంధించి సుప్రీంకోర్టుకు వెళ్లే విషయంపై వారు కూలంకుషంగా చర్చించారు. అలాగే ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంపై సైతం సుప్రీంకోర్టుకు వెళ్లాలని వారంతా

2లో




హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి

ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి సీఎం రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ.వ్యాఖ్యలు చేశారు. ఆయన 'ఎక్స్' వేదికగా.. రేవంత్ రెడ్డిపై విరుచకపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనకు మంత్రి పదవి ఇస్తామన్న హామీని అమలు చేయకుండా రాష్ట్ర ముఖ్య నేతలు అడ్డు కున్నారని మండిపడ్డారు. తనకు మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయాన్ని మీడియా ద్వారా ప్రజలకు వివరించినందుకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు రాజగోపాల్ రెడ్డి 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. తనకు మంత్రి పదవిపై హైకమాండ్ మాట ఇచ్చిన విషయం సహా.. కొందరు అడ్డుకుంటున్నారనే వాస్తవాలను భట్టి బయటపెట్టారని చెప్పారు. తనకు మంత్రి పదవి ముఖ్యం కాదన్నారు. ప్రజలుకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయాలని, అవినీతి రహిత పాలన .అందించాలని కోరుతున్నానని పేర్కొన్నారు. తెలంగాణ సమాజ ఆకాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నానట్లు స్పష్టం చేశారు.

## సినీ కార్మికుల వేతనాల పెంపుపై ..

## టాలీవుడ్ నిర్మాతల రియాక్షన్



హైదరాబాద్ – నవభారత్ ప్రతినిధి

ఫిలింనగర్: సినీ కార్మికుల వేతనాల పెంపు వివాదం రోజుకో కొత్త టాపిక్‌తో వార్తల్లో నిలుస్తుంది. కార్మికుల సమస్య పరిష్కారం అవుతుందో లేదో అనే దానిపై.. అటూ టాలీవుడ్‌లోనే కాకుండా.. ఇటూ రాష్ట్ర వ్యాప్తంగా చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయంపై తాజాగా

2లో

నవభారత్

మంగళవారం 12 ఆగష్టు 2025

# పార్టీ విలీనంపై కేసీఆర్ అత్యవసర సమావేశం..!

మొదటిపేజీ తరువాయి

నిర్ణయించారు. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పామ్‌హౌస్ సమావేశానికి ప్రాధాన్యత సంతరించుకుంది. అదే విధంగా బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం అంటూ జరుగుతున్న ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఈ సందర్భంగా పార్టీ కీలక నేతలకు అధినేత కేసీఆర్ స్పష్టమైన సూచన ఇచ్చినట్లు సమాచారం.రూ. లక్షల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోయాయి. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 15 నెలల పాటు విచారించిన ఈ కమిషన్.. ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందజేసింది. ఈ నివేదికలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అంతా బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ కీలకమని స్పష్టం చేసినట్లు కథనాలు వెల్లువెత్తాయి. దీనిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసింది. ఈ సిట్ నివేదిక ఆధారంగా దోషులపై చర్యలు తీసుకునే అవకాశం ఉంది.దీంతో ఈ అంశంపై సుప్రీంకోర్టుకు వెళ్లాలని భావిస్తున్నారు. ఇక రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం.. ఆపరేషన్ ఆకర్ష్ చేపట్టింది. దీంతో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ అంశంపై బీఆర్ఎస్ పార్టీకి చెందిన కేటీఆర్‌తోపాటు పలువురు నేతలు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కోర్టు తీర్పుపై సంతృప్తి చెందని ఆ పార్టీ నేతలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించారని సమాచారం. మరోవైపు బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేస్తున్నట్లు ఒక ప్రచారం అయితే ఉధృతంగా సాగుతోంది. ఈ ప్రచారాన్ని బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఖండించింది.

# హైడ్రాకు మార్షల్స్ షాక్.. స్పందించిన రంగనాథ్

మొదటిపేజీ తరువాయి

ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అలా ఎవరైనా చేస్తే.. నేరుగా తన దృష్టికి తీసుకురావాలని భరోసా ఇచ్చారు. ఇతర రాష్ట్రాల్లో కూడా సమీక్షించి అక్కడ పరిస్థితిని చూసి జీతాలు పెంచే ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. ఎక్కువ గంటలు పనిచేస్తే.. ఓవర్ టైమ్ ఇవ్వాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని రంగనాథ్ వెల్లడించారు. కాంక్షలను నెరవేర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఉండాలని ఆశిస్తున్నానట్లు స్పష్టం చేశారు.

# రాజగోపాల్ రెడ్డికి అందుకే మంత్రి పదవి దక్కలేదు.. భట్టి విక్రమార్క కీలక వ్యాఖ్యలు..

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ నుంచి బీసీ రిజర్వేషన్ల వరకు.. ఇలా అనేక అంశాలపై టీవీ9 తెలుగు మేనేజింగ్ ఎడిటర్ రజినికాంత్ సంధించిన ప్రశ్నలకు భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు.

# విద్యార్థులు సంబరపడే శుభవార్త.. వరుసగా 3 రోజులు పాఠశాలలు బంద్

మొదటిపేజీ తరువాయి

14వ తేదీ వరకు విద్యార్థులు తరగతులు సైతం కొనసాగవు. ఎందుకంటే ఆగస్ట్ 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ కార్యక్రమాలు, పోటీలలో నిమగ్నమైపోతారు. అందుకే ఈ రోజుల్లో విద్యార్థులు తరగతులు పెద్దగా కొనసాగవనే చెప్పాలి. అయితే వర్షం పడితే పూర్తిగా స్కూల్స్ కూడా బంద్ ఉండవచ్చు.

వరుసగా మూడు రోజులు సెలవులు:ఇక ఆగస్ట్ 15 నుంచి 17వ తేదీ వరకు వరుస సెలవులు ఉండనున్నాయి. ముఖ్యంగా మ్నెదటి సెలవు 15 న వచ్చింది. ఈ రోజు వెళ్తే స్కూల్ కు వెళ్లి రావచ్చు. స్వాతంత్ర్య దినోత్సవ వేడులక తర్వాత స్కూల్ ఉండదు కాబట్టి ఇంటికి రావచ్చు. అంటే దాదాపు 12 గంటల వరకు స్కూల్‌కు వెళ్లి రావచ్చు.ఇది కూడా చదవండి: %దీబంఱఅవం ×సమ్ఘ%: కేవలం రూ.10 వేలతోనే సులభమైన వ్యాపారం.. ఇంట్లో కూర్చొని లక్షలు సంపాదించండి.. ప్రభుత్వం నుండి సబ్సిడీ కూడా! ఇక ఆగస్ట్ 16వ తేదీన శ్రీకృష్ణాష్టమి. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణలో ఈ వేడుకలు ఘనంగా జరుపుకొంటారు. ఈ రోజు పాఠశాలలకు సెలవు ఉంటుంది. అంతేకాదు కాలేజీలు, కార్యాలయాలకు సైతం సెలవు ఉంటుంది. పిల్లలతో పాటు ఉద్యోగులకు కూడా సెలవు ఉంటుంది. ఇక 17వ తేదీ ఆదివారం. సాధారణంగా దేశ వ్యాప్తంగా విద్యార్థులకు, ఉద్యోగులకు సెలవు ఉంటుంది. దీంతో వరుసగా మూడు రోజుల పాటు సెలవు ఉండనుంది.

# సినీ కార్మికుల వేతనాల పెంపుపై .. టాలీవుడ్ నిర్మాతల రియాక్షన్

మొదటిపేజీ తరువాయి

టాలీవుడ్ నిర్మాతలు స్పందించారు. ఇవాళ(సోమవారం) మీడియాతో వారి భావనను వ్యక్త పరుచుకున్నారు.పెట్టుబడికి తగ్గ బిజినెస్ ఎవరు చెస్తారు : నిర్మాత ఎస్‌కెఎన్.. సినీ కార్మికుల వేతనాలను యాభై శాతం పెంచుతాం.. కానీ తమ సినిమాల పెట్టుబడికి తగ్గ బిజినెస్ ఎవరు చెస్తారని నిర్మాత ఎస్‌కెఎన్ ప్రశ్నించారు. ఆ బాధ్యత సినీ కార్మికుల సంఘాలు తీసుకుంటాయా అని నిలదీశారు. రైట్స్ కాదు రెస్పాన్సిబిలిటీ గురించి మాట్లాడాలన్నారు. చిన్న సినిమాలకు తగ్గట్టుగా వేతనాలను కార్మికులు తీసుకోవటం లేదని స్పష్టం చేశారు. ఇప్పుడు సినిమాలకు సరైన బిజినెస్ అవటం లేదని తెలిపారు. అయినా 2000 లోపు వేతనాలు తీసుకునే కార్మికులకు పెంచుతామన్నట్లు గుర్తు చేశారు. టికెట్ రేట్ల పెంపు పెద్ద సినిమాలకే.. ఏడాదికి అలాంటివి పది మాత్రమే వస్తాయని వివరించారు. మిగతావి 200 సినిమాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. చిన్న సినిమాలకు టికెట్ రేట్లు వర్తించవని తెలిపారు. ఇండస్ట్రీలో నలిగిపోతున్న నిర్మాత పక్కన ఎవరు నిలబడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్ట్ కేసులు ఉన్నవారికి కార్మిక నాయకులుగా ఉండే అర్హత లేదని ఆరోపించారు. ఇండస్ట్రీ బాగుంటేనే అందరు బాగుంటారని ఎస్‌కెఎన్ సూచించారు.

నిర్మాతలకు పట్టించుకోవాలి: నిర్మాత రాజేష్ దండ..నిర్మాతలకు రావాల్సిన పెమెంట్స్ పెండింగ్‌లో ఉంటాయి.. కానీ కార్మికుల వేతనాలు ఏరోజుకారోజే ఇవ్వాలని నిర్మాత రాజేష్ దండ చెప్పుకొచ్చారు. తన గత సినిమాకు 250 వర్కర్స్ రావాల్సి ఉంటే.. అంత మంది వర్కర్స్ రాలేదని తెలిపారు. ఆ సమయంలో ఫెడరేషన్ ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. యూనియన్ లీడర్స్ కూడా నిర్మాతల గురించి పట్టించుకోవాలని సూచించారు.

యూనియన్ రూల్స్ వల్ల నిర్మాతలకు నష్టం: నిర్మాత మధుర శ్రీధర్..సినిమాలో పని ఉండేది నలుగురికే అయితే.. 80 మంది ఉంటారని నిర్మాత మధుర శ్రీధర్ ఆరోపించారు. యూనియన్ రూల్స్ వల్ల నిర్మాతలకు నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తన సినిమా కథను 50 లక్షల్లో చెప్పాలనుకుంటే.. ఇలాంటి ఘటనల వల్ల రెండు కోట్లు ఖర్చు అవుతుందని అసహనం వ్యక్తం చేశారు. నిర్మాతల నెత్తిన ఎందుకు ఇంతమందిని రుద్దుతున్నారని ఆయన ప్రశ్నించారు.

వేతనాల పెంపు నిర్మాతకు భారమే.. : నిర్మాత చైతన్య రెడ్డి.. కార్మికులను తమకు నచ్చిన వారిని ఎందుకు పెట్టుకొకూడదని నిర్మాత చైతన్య రెడ్డి ప్రశ్నించారు. సినీ ఎంప్లాయిస్‌కు నిర్మాతలు పని కల్పిస్తున్నారని తెలిపారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో వేతనపెంపు భారమే అని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# చరిత్రకెక్కని యోధుడు మొగిలయ్య గౌడ్

**నర్సంపేట నవభారత్ అక్టోబర్ 11**

తెలంగాణా సాయుద పోరాటంలో వీరమరణం పొందిన చరిత్రకెక్కని యోధుడు బత్తిని మొగిలయ్య గౌడ్ అని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు. వరంగల్ లోని మొగిలయ్య హల్ లో మొగిలయ్య ఫౌండేషన్ కార్యదర్శి కునూర్ రంజిత్ గౌడ్ అధ్యక్షతన బత్తిని మొగిలయ్య గౌడ్ వర్ధంతి కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణా సాయుద పోరాటం ప్రపంచ చరిత్రలో ఒక మైలు రాయి వంటిదాన్నారు. అలాంటి పోరాటంలో అమరులయినా వారిలో అగ్రగన్యుడు మొగిలయ్య గౌడ్ ఒకరన్నారు. అలాంటి వీరుని చరిత్ర పాలకులు మరిచారని విచారం వ్యక్తం చేశారు. కమ్యూనిస్ట్ పార్టీ లు సైతం ఆనాటి రాతల్లో చేర్చలేదని ఆరోపించారు.అటు నిజాంకు, ఇటు ప్రభుత్వానికి వ్యతిరేకంగా త్రివర్ణ పతాకం ఖిలా వరంగల్ లో ఎగురావేసిన సాహసం ఒక్క మొగిలయ్య గౌడ్ కే చెల్లుతుందన్నారు.ఆయన వరంగల్ లోని మూడు కోటలకు ఒక కోట లాంటివాడని సమరయోధులు భూపతి కృష్ణమూర్తి పేర్కొనడం మొగిలయ్య గౌడ్ సాహసాన్ని అర్ధం చేసుకోవచ్చన్నారు.ఇప్పటికైనా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం మొగిలయ్య గౌడ్ జయంతి, వర్ధంతి కార్యక్రమం అధికారికంగా నిర్వహించాలని, పాఠ్యంశాల్లో మొగిలయ్య గౌడ్ చరిత్రను చేర్చాలని, వరంగల్ జిల్లాకు మొగిలయ్య గౌడ్ పేరును నామకరణం చేయాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల నాయకులు బోనగాని యాదగిరి గౌడ్, పొశాల పద్మ గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, ఉమ్మగాని గణేష్ గౌడ్,గట్టు యుగంధర్ గౌడ్,గట్టు నరేష్ గౌడ్,మడిపెల్లి కృష్ణ గౌడ్, రావుల రమేష్ గౌడ్, కంకటి సాగర్ గౌడ్, గుర్రం ప్రభాకర్ గౌడ్, కునూర్ రాకేష్ గౌడ్, నాగపూరి బలరాం గౌడ్, నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ స్కూల్ వజీనేపల్లిలో

# జాతీయ నులి పురుగుల దినోత్సవ కార్యక్రమం





**నర్సంపేట నవభారత్ ఆగస్టు 11**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జ్యోతి మరియు తహసీల్దార్ మరియు ఎంపీడీవో స్కూల్ ప్రిన్సిపాల్హా, జరయ్యారు. డాక్టర్ జ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక సంవత్సరం నుండి 19 సంవత్సరాల పిల్లలందరికీ నట్టల నివారణ గోళీలు ఆల్బెండజోల్ మాత్రలు నమిలి మింగించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ మాత్రలను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పిల్లలలో పోషకాహార లోపం రక్తహీనత ఆకలిలేకపోవడం కడుపునొప్పి ,వికారం వాంతులు విరేచనాలు బలహీనత, బరువు తగ్గడం ,కడుపులో నట్టలు ఉండడం వల్ల ఈ లక్షణాలు ఉంటాయనీ,నట్టల గోలీలు మింగడం ద్వారా నులిపురుగుల నిర్మూలన తర్వాత శక్తిని పెంచే ఆట కార్యక్రమాలు మెరుగైన రక్తహీనత ఆరోగ్యకరమైన మరియు పురుగులు లేని సమాజం మెరుగైన పోషకాహార పద్ధతి పాఠశాలలో 100% హాజరు అభ్యాసం చురుకుగా ఉంటుందనిఆరోగ్యకరమైన పిల్లలు ఆరోగ్యకరమైన దేశంగా చేయడం కోసమే ఈ నులిపురుగుల నివారణ కార్యక్రమం అని తెలిపారు తాసిల్దార్ ఎంపీడీవో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పిల్లలందరూ తప్పనిసరిగా నట్టల నివారణ మాత్రలు తీసుకోవాలని హ్యాండ్ వాష్ చేసుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని కోరారు తర్వాత తాసిల్దార్ ఎంపీడీవో పిల్లలకు మాత్రలు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్,పల్లె డాక్టర్ సునీత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రాజయ్య హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి ల్యాబ్ టెక్నీషియన్ నవీన్ స్కూల్ నర్సింగ్ ఆఫీసర్ శిరీషహెల్త్ అసిస్టెంట్ భాస్కర్,జ్యోతి, ఆశా జ్యోతి పాల్గొన్నారు

# కుటుంబసభ్యులను పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట నవభారత్ ఆగస్టు 11**

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మెట్టు నరసింహ రెడ్డి తండ్రి మెట్టు మధన్ మోహన్ రెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా చిత్రపటానికి పూలు వేసి కుటుంబసభ్యులను పరామర్శించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆయనతో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పెండెం రామానంద్ నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ మాదటి శ్రీనివాస్ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెరాబోయిన రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్ కర్ర చెన్న రెడ్డి సోషల్ మీడియా నెక్కొండ మండల ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి బత్తుల సుబ్బారెడ్డి రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు మహ్మద్ అన్వర్ వజ్రాల శేఖర్ రెడ్డి రామరాపు రాము బాధవత్ బీమన్న తల్లపెల్లి భాస్కర్ యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నూరి కార్తీక్ తదితరులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట నావభారత్ ఆగస్టు 11**

భద్రాద్రికొత్తగూడెం అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం పట్వారిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల గండుగులపల్లి ఎంపీపీఎస్ పాఠశాలలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నులిపురుగుల నివారణ మందులు విద్యార్థులకు ఆయన చేతుల మీదుగా పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు నులిపురుగుల వల్ల పిల్లల్లో పోషకాహార లోపం రక్తహీనత ఎదుగుదల సమస్యలు వస్తాయని ఈ సమస్యలు నివారించేందుకు ఆల్బెండజోల్ మాత్రలు లేదా సిరప్ ఇవ్వబడుతుందని చెప్పారు ఒక సంవత్సరం నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు సిరప్ రూపంలో ఐదు సంవత్సరాల పైబడిన వారికి మాత్రల రూపంలో ఇస్తారని వివరించారు ఈ మాత్రలు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరిగి విద్యార్థులకు చదువులో ఏకాగ్రత పెరుగుతుందన్నారు పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటంలో తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అశ్రద్ధ వహించకూడదన్నారు వ్యక్తిగత శుభ్రత పాటించడం చేతులు శుభ్రంగా కడుక్కోవడం బూట్లు ధరించడం వంటి అలవాట్లతో నులిపురుగులు రాకుండా తమని తాము కాపాడుకోవచ్చని విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలోమాజీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, దమ్మపేట మార్కెట్ కమిటీ ఛైర్ పర్సన్ వాసం రాణి ఎంఈఓ కీసరి లక్ష్మీ అంగన్వాడీ సిబ్బంది, మూడు పాఠశాలల ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ నాయకులు




**అశ్వారావుపేట నావభారత్ ఆగస్టు 11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వారావుపేట నియోజక వర్గం,చంద్రుగొండ మండల కాంగ్రెస్ పార్టీ దివంగత నేత వేముల వెంకటేశ్వర్లు మనమడు వేముల విక్రాంత్ వేముల కోటి కుమారుడుపుట్టిన రోజు సందర్భంగాకేక్ కటింగ్ చేసి,హృదయ పూర్వక జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు,మాజీ జడ్పీటీసీ అంకిరెడ్డి కృష్ణారెడ్డి గారుమండల నాయకులు ఈ సందర్భంగా తన కుమారుని పుట్టిన రోజు సందర్భంగా వంటరి మహిళా గుద్దేటి అన్నపూర్ణ కు 25 కేజీల బియ్యం,నిత్యవసర సరుకులు సహాయం చేసినారు..తరువాత అంగన్వాడి స్కూల్ లో పిల్లలకు ఫర్నిచర్కుర్చీలుఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో నున్నా వెంకటేశ్వర్లు, యూత్ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి మహేష్,సంకాశంకర్,సేవా దళ్ మండల అధ్యక్షులు బుంగ శ్రీను,బడుగు శంకర్ ఎస్సీ మండల అధ్యక్షులు చాపలమడుగు రాములు,మైనార్టీ మండల అధ్యక్షులు అన్వర్,సోషల్ మీడియా చాపల మడుగు ప్రసాద్,మాజీ సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి,మెకానిక్ చారి,నియోజక వర్గ జనరల్ సెక్రెటరీ వీర్రాజు,మజీద్,అనుదీప్, దాసరి రామారావు, కడియాల పుల్లయ్య,జానీ,కొండ్రు రవి,సిద్దిల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నవభారత్
మంగళవారం 12 ఆగస్టు 2025

# సంపాదకీయం

## అసలేమిటీ స్వచ్ఛమైన కవిత్వం

శ్రీశ్రీ 'మహాప్రస్థానం' కన్నా ఆయన తొలి కవిత్వ సంపుటి 'ప్రభవ' లోనే కవిత్వం ఎక్కువనీ, మయకోవ్‌స్కీ కమ్యూనిస్టు కాకముందు గొప్ప కవిత్వం రాశాడనీ ఇస్మాయిల్ అన్నట్టు, ఇప్పుడు కూడా రాజకీయ భావజాలాలతో కవిత్వం రాస్తే, అందులో కవిత్వస్థాయి తగ్గుతుందనే అభిప్రాయం మారినట్లు లేదు. అంటే భావ కవిత్వమే నిజమైన కవిత్వమనుకోవాలా? భావకవిత్వం గురించే ఎందుకు అడుగుతున్నాను అంటే, ఈ కవిత్వాన్ని మాత్రమే కవిత్వం అనుకునే అభిప్రాయాలు ఉన్నాయి, ఈ కవిత్వం వైపు నుంచే రాజకీయ- సామాజిక కవిత్వ స్థాయిని అంచనా కట్టడం చూస్తూ ఉన్నాను.

సాధారణంగా రాజకీయ-సామాజిక కవిత్వం రాస్తున్నవాళ్ళు భావ కవిత్వం రాసేవాళ్ళని కవులుగా వారి తీరుని ఒప్పుకోరు గానీ వారి కవిత్వాన్ని శంకించిన దాఖలాలు తక్కువ. కానీ రాజకీయ -సామాజిక కవుల తీరుని ఒప్పుకొనే భావకవులు, వారి కవిత్వాన్ని మాత్రం శంకిస్తారు. ఇదో భిన్నమైన అభిప్రాయాల మిశ్రమం. అయితే ఇవి రెండు శిబిరాల నుంచి వెల్లువెత్తుతున్న, అవతలి వారిని దెబ్బ కొట్టడానికి వాడే అభిప్రాయాలు మాత్రమే కాదు. ఇవి ఒక శతాబ్దకాలంగా ఈ రెండు రకాల కవులకు పరస్పరం ఏర్పడిన నిశ్చిత అభిప్రాయాలు. ఈ భిన్నాభిప్రాయాల వలన ఒకరి మీద ఒకరికి సరైన గౌరవమైనా ఉంటుందా అని ఒక అనుమానం. ఇక్కడ 'ఒకరి మీద ఒకరికి' అంటే దాని అర్థం వారి వారి కవిత్వాల విషయంలో అన్నది ప్రత్యేకించి చెప్పుకోవాల్సిన పని లేదు.

అయితే మరి ఈ రెండు అభిప్రాయాల ప్రాతిపదికగా దేన్ని స్వచ్ఛమైన కవిత్వం అనగలం? కవిత్వం అంటే ఏమిటి అని ఆలోచిస్తే అది కేవలం అలంకారప్రాయమైన పదాల సమాహారం కాదనేది స్పష్టం. ఒక వాక్యం నీలో తాజాదనాన్ని కలిగిస్తుందా లేదా అనేది ముఖ్యమే. ఉపమలను మాత్రమే కవిత్వం అనుకొనే రోజుల్ని కవిత్వం ఎప్పుడో దాటి వచ్చింది. భావాన్ని గాఢంగా, మూస వాక్యాల నిర్మాణంలో చెప్పకపోవడం అనుభూతి కలిగించవచ్చు. అయితే తాజా వాక్యాల సమాహారం కూడా కవిత్వం కాదు. 20వ శతాబ్దం కవిత్వానికీ 21వ శతాబ్దం కవిత్వానికీ మధ్య చాలా మార్పు ఉంది. వ్యక్తీకరణ, దాని స్వరూపం మారింది. అప్పటి బైరాగి కవిత్వానికి, ఇప్పుడు నరేష్కుమార్ సూఫీ కవిత్వానికి చాలా మార్పు ఉంది. అలాగే అప్పటి రాయప్రోలు కవిత్వానికి, ఇప్పటి మానస చామర్తి కవిత్వానికి చాలా మార్పు ఉంది. అయితే ఈ కవిత్వాల్లో పట్టాలు ఎక్కువ మారలేదు. బైరాగి మానవుని ఏకాంతలోతుల్ని, ఆధునిక రాజకీయ స్మరణని కలిపి రాశాడు. కానీ తర్వాత అది రెండు మార్పుల్ని సంతరించుకుంది. రాజకీయ కవిత్వంగా, మానవుని ఏకాంత కవిత్వంగా రెండు భాగాలుగా విడివడింది. అయితే రాజకీయ కవిత్వం మానవుడి గురించి మాత్రమే చెప్పే కవిత్వాన్ని ఒప్పుకోదు. మానవుడి ఒంటరితనాన్ని చెప్పే కవిత్వాన్ని, భావ కవిత్వాన్ని ఒకే గాటన కడుతుంది. అందువల్ల ఈ ఒంటరితనం కవిత్వం రాజకీయ-సామాజిక కవిత్వానికి దూరంగా జరిగి, భావకవిత్వానికి దగ్గరగా అంటే ఒక నైబర్‌గా వచ్చి చేరింది. అయితే భావకవిత్వానికి పాయలు లేకపోలేదు. అప్పటి బసవరాజు అప్పారావు దగ్గర నుంచి ఇప్పటి నందకిశోర్ వరకూ వీళ్లు ప్రేమ కవిత్వం రాసినా ఇది పదకవిత్వంగా ఒక ప్రత్యేక పాయగా ప్రాచుర్యం పొందింది. భావకవులకు ఉన్నంత గుర్తింపు ఈ పద కవులకు ఉన్నా, కవిత్వ ప్రాచుర్యం పరంగా భావకవిత్వమే ఒక అడుగు ముందు ఉంది.

రాజకీయ-సామాజిక కవిత్వం తర్వాతి రోజుల్లో కొన్ని మార్పులను అందుకుంది. అస్తిత్వ ఉద్యమాల ప్రభావంతో నోస్టాల్జియా కవిత్వం వచ్చింది. అణచివేతకు గురైన కులాల నుంచి ఇంటి, ఊరి, కుల స్పృహతో వచ్చిన ఈ సాహిత్యం రాజకీయ-సామాజిక కవిత్వంగా నిలిచింది. ఇదే సందర్భంలో అగ్రకులాల నుంచి వచ్చిన నోస్టాల్జియా కవిత్వం మాత్రం కేవలం నోస్టాల్జియాలా మిగిలిపోయింది. అయితే రాజకీయ-సామాజిక కవిత్వపరంగా రెండు ముఖ్యమైన శిబిరాలుగా మారింది అభ్యుదయ, అస్తిత్వ సాహిత్యాలే. ఇందులో రాజకీయ-సామాజిక కవిత్వం, అస్తిత్వవాద సాహిత్యాన్ని నోస్టాల్జియా పరిధిని దాటి విశాలమైన ప్రాపంచిక దృక్పథంతో రాయమని కోరుతూ ఉంటుంది. ఇది మార్క్స్, అంబేద్కర్ చట్రంలోంచి మాత్రమే చూడటం వలన వచ్చిన పొరపాటు. రాజకీయ కవులు అనగానే కులాన్ని వర్గంగా చూసేవారో, లేదా కుల వివక్ష గురించి మాత్రమే రాసేవారో మాత్రమే కాదు. ఇక్కడ ఏది రాజకీయ కవిత్వమో నిర్ణయించేది సమాజం కులంతో నిర్మితమైనదా లేక వర్గంతో నిర్మితమైనదా అన్న చర్చ కాదు. రాజ్యానికి వ్యతిరేకమైన గొంతు వినిపించేది రాజకీయ కవిత్వం అనేది స్పష్టం.

భావ కవిత్వం గురించీ, రాజకీయ-సామాజిక కవిత్వం గురించీ ఆలోచించినప్పుడు భావకవిత్వం సాధించిన శైలీగాఢతను రాజకీయ కవిత్వం సాధించ లేకపోయిందనీ, అలాగే రాజకీయ-సామాజిక కవిత్వం సాధించిన వస్తువైవిధ్యాన్ని భావకవిత్వం సాధించలేకపో యిందనీ అర్థమవుతుంది. దీనికి రెండు కారణాలు అనుకోవచ్చు. భావ కవికి పరిమితమైన వనరులు మాత్రమే ఉన్నాయి. నదీ, చెట్టూ, పుట్టా, పూలూ, ప్రేయసీ, ఆకాశమూ, చీకటి ఇవి మాత్రమే. ఇందులో ప్రధానంగా ప్రేమ, విరహం, ప్రేమరాహిత్యం, శృంగారం వస్తువులుగా ఉంటుంటాయి. కానీ రాజకీయ-సామాజిక కవి అలా కాదు. దేశంలో, విదేశంలో జరుగుతున్న రాజకీయ చదరంగంలో పావుల కదలికల్ని చూడాలి. అవి సమాజం మీద చూపే ప్రభావాల గురించి ఆలోచించాలి. సమాజంలో ఉన్న పీడన, హింస, దోపిడీ వాటి మార్పు ఇవన్నీ ఉన్నాయి.

రాజకీయ-సామాజిక కవి తనని తప్ప లోకాన్నంతా కవిత్వం చేస్తే, భావకవి లోకాన్ని తప్ప తనని మాత్రమే కవిత్వం చేసుకుంటాడు. ఇందులో భావకవి శైలి విషయంలో చూపగలిగిన శ్రద్ధ రాజకీయ కవికి కుదరదు. తనకి ఆవేశం ముఖ్యం. భావకవిలా సున్నితంగా ప్రతి పదాన్ని ఖచ్చితంగా వాడేంత వీలు ఉండదు. అయితే ఏదో ఒక సామాజిక అంశాన్ని తీసుకొని రాసినంత మాత్రాన అది ఉత్తమ కవిత్వంగా మిగిలిపోదు. రాజకీయ సామాజిక కవిత్వంలో కవిత్వపాళ్ళు తక్కువనే అభిప్రాయాలు ఏర్పడటానికి కొన్ని మూస పదాలని, పోలికల్ని ఎక్కువగా వాడుతూ ఉండటమే కారణం కావొచ్చు. అభ్యుదయ కవిత్వం మొదలై కొనసాగిన కాలంలో కానీ, అస్తిత్వ ఉద్యమ కవిత్వం మొదలై కొనసాగుతున్న కాలంలో కానీ ఒక మూస ఫార్ములాలతో కవిత్వం వెల్లువెత్తటం వల్ల కూడా రాజకీయ సామాజిక కవిత్వం మీద అందులో కవిత్వపాళ్లు తక్కువ అనే అపవాదు స్థిరపడి ఉంటుంది. రాజకీయ-సామాజిక కవిత్వం రాసినంత మాత్రాన అందులో కవిత్వస్థాయి తక్కువ ఉంటుందనుకోవటం పొరపాటే. అయితే భావకవిత్వం లోని గాఢత, రాజకీయ-సామాజిక కవిత్వం లోని గాఢత రెండూ ఒకటి కాదు. రెండూ భిన్నమైన అనుభూతులు. శ్రీశ్రీ 'దేశ చరిత్రలు', కృష్ణశాస్త్రి 'స్వేచ్ఛా విహారం' కవితలు ఒకేరకమైన అనుభూతిని ఇవ్వవు. కవిత్వం అనగానే ఏకపక్ష అనుభవమే ఉంటుంది అనుకోవటం వలన వచ్చే సమస్యలు కావచ్చు ఇవన్నీ. అయితే అసలైన కవిత్వం ఏమిటి? అనే ప్రశ్నను మళ్లీ వేసుకుంటే భావకవి గాఢమైన శైలా? రాజకీయ- సామాజిక కవి వైవిధ్యమైన వస్తువా? అనే రెండు ప్రశ్నలు ముందుకు వస్తాయి. ఈ రెండూ కలిసినది స్వచ్ఛమైన కవిత్వం అని తెలివిగా బదులు చెప్పుకోవచ్చు కానీ, తన తాజా పదాలను, గాఢమైన శైలిని చూసుకొని నేనే అచ్చమైన కవిని అని ఉబ్బిపోయే భావకవి, రాజకీయ- సామాజిక కవిత్వం రాసి లోకానికి ఎంతో మేలు చేస్తున్నా అని బీరాలు పలికే రాజకీయ కవి... ఈ రెండు వర్గాల మధ్య కవిత్వం గురించి స్థిరమైన వ్యతిరేక అభిప్రాయాలు ఉన్నంతకాలం, మళ్లీ మళ్లీ కవిత్వాన్ని అర్థం చేసుకోవటానికి, మనం కవిత్వమంటే ఏమిటి అనే ప్రశ్న వేసుకోవాల్సిందే.

# ఆల్బెండజోల్ మాత్రలు వేసి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 11.**
జిల్లా కలెక్టర్ కే హైమావతి సోమవారం కొండపాక మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం బాలికలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన శరీరంలో ఆరోగ్యవంతమైన మనసు ఉంటుందని ఆరోగ్య పరిరక్షణకు అందరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. పిల్లలందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అందులో భాగంగా ఆహారం తీసుకునే ముందు మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో కడుక్కోవాలని, పరిశుభ్రమైన ఆహారాన్ని తీసుకోవాలని, పండ్లను కూరగాయలను శుభ్రంగా కడుక్కొని తినాలని, ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలని, ఇవి తీసుకోవడం వల్ల ఎటువంటి దుష్ప్రభావాలు కలగవని,ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. సోమవారం తీసుకోని వారికి మళ్లీ వైద్య సిబ్బంది ఆగస్టు18 వ తారీఖున వేయడం జరుగుతుందని, ఇట్టి అవకాశాన్ని పిల్లల తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని, ఉపాధ్యాయులు పిల్లల పట్ల శ్రద్ధ వహించి పిల్లలందరూ టాబ్లెట్లు వేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఆల్బెండజల్ పిల్లలకు వరుస సంఖ్యలో స్వయంగా వేయడం జరిగింది. డిఎంహెచ్ఓ ధనరాజ్ మాట్లాడుతూ టాబ్లెట్ వేసుకోవడం ద్వారా రక్తహీనత, కడుపులో నొప్పి, పోషకార సమస్యలు , ఏకాగ్రత మొదలగు ఆరోగ్య సమస్యల నుండి కాపాడుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎమ్ ఎచ్ ఓ డాక్టర్ ధనరాజ్, డి ఈ వో శ్రీనివాస్ రెడ్డి, డిప్యూటీ డిఎచ్ఎమ్వో లు డాక్టర్ ఆనంద్ డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ రేవతి, డాక్టర్ నారాయణ, వైద్య అధికారి శ్రీధర్, ఎమ్ ఈ వో శ్రీనివాస్ రెడ్డి, సి ఎచ్ వో రవీందర్ రెడ్డి ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు,డి ఈ ఎమ్ వో నవీన్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.



## వరి నాట్లు వేసే మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను పంపిణీ

**చేసిన మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి**



**నవభారత్ నాగార్జునసాగర్ ఆగస్టు 11**
తిరుమలగిరి సాగర్ మండలం మండలం, రంగుండ్ల గ్రామానికి చెందిన మహిళా రైతు కూలీలకు లంచ్ బ్యాగులను మరియు చీరలను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న పిలుపు మేరకు ఉచితంగా పంపిణీ చేసిన తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, ఈ కార్యక్రమంలో కొత్తపల్లి మాజీ ప్యాక్స్ వైస్ చైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి,నరసింహా రెడ్డి, పాతనబోయిన సైదయ్య,షేక్ అబ్దుల్ కరీం, ఫౌండేషన్ సభ్యులు మరియు మహిళా రైతు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నులి పురుగుల నివారణతోనే సంపూర్ణ ఆరోగ్యం

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్, మెజిస్ట్రేట్ సత్య శారద**



**వరంగల్ జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 11**
నులిపురుగుల నివారణ తోనే సంపూర్ణ ఆరోగ్యమని జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద అన్నారు.జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించు కొని సోమవారం వరంగల్ జిల్లా గీసుగొండ మండలం ధర్మారం జెడ్ పి హెచ్ఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల కు కలెక్టర్ నులిపురుగు ల మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా లక్ష 98 వేల మంది బాల బాలికల కు నులిపురుగుల నివారణ మాత్రలు వేస్తున్నట్లు చెప్పారు. ఒక సంవత్సరం నుండి 2సం.లు ఉన్న చిన్నారుల కు భోజనం తరువాత అల్బెండజోల్ సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల విద్యార్థులకు అల్బెండజోల్ ఒక మాత్ర భోజనం అనంతరం అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత వైద్య అధికారుల ను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో వరంగల్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికా డాక్టర్ బి సాంబశివరావు, డిడబ్ల్యూ ఓ రాజమణి, డిప్యూటీ డిఎంహెచ్ ఓ లు డాక్టర్ ప్రకాష్ డాక్టర్ కొమురయ్య, తహసీల్దార్ రియాజుద్దీన్, ఎంపిడిఓ శ్రీనివాస్, డాక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణి కి 40 దరఖాస్తులు**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 11.**
ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఈరోజు మొత్తం 40 దరఖాస్తులు అందాయని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.అందిన ధరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... ప్రజావాణి లో అందిన ప్రతీ దరఖాస్తుపై రికార్డు నిర్వహణ చేపట్టి ,ప్రతి ఫిర్యాదు పరిష్కారం అయ్యేవరకు ఫాలోఅప్ అని తెలిపారు. ప్రజల సమస్యలను వినడమే కాకుండా వాటి పరిష్కారం కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## దశ-దినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే దొంతి (. డి ఎం ఆర్)



**నర్సంపేట నవభార త్ ఆగస్టు 11**
నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు తల్లి కీ,,శే రాచకొండ లక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి దశ-దినకర్మ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## రాచకొండ లక్ష్మీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**నర్సంపేట నవభార త్ ఆగస్టు 11**
కాంగ్రెస్ పార్టీ ఓ బి సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు గారి తల్లి రాచకొండ లక్ష్మి అనారోగ్యంతో మరణించగా దశదినకర్మ కి హాజరై చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆయనతో పాటు నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి పెండెం రామానంద్ నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలయి శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ డీసీసీ ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ మాదటి శ్రీనివాస్ రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి మండల కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెరాబోయిన రమేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ కిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్ కర్ర చెన్న రెడ్డి సోషల్ మీడియా నెక్కొండ మండల ఇన్చార్జ్ రావుల తిరుపతిరెడ్డి బత్తుల సుబ్బారెడ్డి రామాలయం కమిటీ డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు మహ్మద్ అన్వర్ వజ్రాల శేఖర్ రెడ్డి రామరాపు రాము బాధవత్ బీమన్న తల్లపెల్లి భాస్కర్ యూత్ కాంగ్రెస్ నాయకులు చిన్నూరి కార్తీక్ తదితరులు చిత్ర పటానికి పూలమాల వేసి నివాలులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నర్సంపేట నవభారత్ ఆగస్టు 11**
నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దుగ్గొండి మండలం రేకంపల్లె గ్రామము నుండి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి 20 కుటుంబాలు నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పారదర్శకమైన పాలనకు మద్దతు పలికారు చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ముఖ్య నాయకులు మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక



# పంద్రాగస్టు వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు

**-స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పండుగ వాతావరణంలో అట్టహాసంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ పి ప్రావీణ్య . అధికారులను ఆదేశించారు.**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 11**

సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్, సన్నాహక సమావేశం నిర్వహించారు. పంద్రాగస్టు సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని, వర్షాలు కురుస్తున్నందున వాటర్ ప్రూఫ్ టెంట్లు వేయించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని,108 అంబులెన్స్ ను వేడుక వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. రెవిన్యూ పోలీస్ ,అగ్నిమాపక , పంచాయతీరాజ్, విద్యాశాఖ ,వైద్య ఆరోగ్య వ్యవసాయ, జిల్లా గ్రామీణాభివృద్ధి, పురపాలక ,ఫారెస్ట్, పశు సంవర్ధక,తదితర శాఖల పనితీరును చాటేలా శకటాల ప్రదర్శనతో పాటు స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలతో ప్రగతిని ప్రతిబింబించేలా శకటాలు, స్టాల్స్ ఉండాలన్నారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పంద్రాగస్టు వేడుకకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్కడ కూడా జాతీయ పతాకం గౌరవానికి భంగం వాటిల్లకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రశంసా పత్రాల బహూకరణ కోసం శాఖల వారీగా ఉత్తమ ఉద్యోగుల పేర్లతో కూడిన ప్రతిపాదనలను నిర్ణీత గడువు లోపు పంపించాలని ఆదేశించారు. ఈ సన్నాహక సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్,మాధురి నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి , జడ్పీ సీఈఓ జానకి రెడ్డి ,సి పి ఓ బాలశౌరి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో విజయం సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

**- బేగంపేటకు చెందిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ కె. హైమావతి.**



**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 11.**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో రాయపోల్ మండలంలోని బేగంపేట జెడ్పీ హై స్కూల్ విద్యార్థులు కార్తీక, హర్షవర్ధన్, చైతన్య రూపొందించిన వినూత్న ఆవిష్కరణ “స్మార్ట్ వాకింగ్ స్టిక్” ఇటీవల న్యూ ఢిల్లీలో నిర్వహించిన స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్ ఎగ్జిబిషన్ 2025 లో జాతీయ స్థాయిలో విజయం సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకోవడం గర్వకారణం. ఈ విజయం మరెంతోమంది విద్యార్థులకు స్ఫూర్తినిస్తుందని తెలిపారు. విద్యార్థులకు ప్రోత్సహించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఈ. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి కల్లేపల్లి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్, విద్యార్థులను మరియు గైడ్ టీచర్ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

**: జిల్లా కలెక్టర్ కే. హేమావతి.**



**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 11.**

సోమవారం కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి వారి సమస్యలపై అర్జీలను స్వీకరించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యల పరిష్కారానికి131 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికార యంత్రాంగం పై విశ్వాసంతో ప్రజావాణి కార్యక్రమం ద్వారా తమ సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రజలు ఎంతో విశ్వాసంతో వారి సమస్యల పరిష్కారానికి దరఖాస్తులను అందజేస్తారని, వాటిని ప్రతి ఒక్క శాఖ అధికారి ప్రత్యేకంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.**

**-రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్**

**ఆగస్టు 11:**





సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉంటూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క జనరల్ హాస్పిటల్ వార్డులను, చికిత్స పొందుతున్న రోగులను, వారికి అందుతున్న వైద్య సేవలను అడిగిెలుసుకన్నారు. ఈ సందర్భంగా ఇటీవల క్యాన్సర్ ఆపరేషన్ అయిన వారి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకుని, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. , జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి. రాజేంద్ర శేఖర్ డాక్టర్లను, హాస్పటల్ సిబ్బందిని అభినందించారు. జనరల్ విభాగంలో ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించడానికి బిల్డింగ్ పై అంతస్తు నిర్మాణం చేపడతామని, ములుగు జిల్లాలో అన్ని రకాల ఆపరేషన్లు జనరల్ హాస్పిటల్ లోనే జరిపించడానికి అన్ని సదుపాయాలను ఏర్పాటు చేస్తామని మంత్రి పేర్కొన్నారు.మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జనరల్ హాస్పిటల్ సూపరిన్ డెంట్ వి చంద్రశేఖర్, అసిస్టెంట్ డైరెక్టర్ గఫర్, ఆర్ఎంఓ సంపత్ హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ ప్యాక్టరీని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్



**నవభారత్ సిద్దిపేట ఆగష్టు11.**

నంగునూర్ మండలం లోని నర్మేట గ్రామంలో 300 కోట్లతో నిర్మాణం చేస్తున్న ఆయిల్ ఫామ్ ప్యాక్టరీనీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అతి త్వరలో ప్రారంభానికి ముందస్తు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యాక్టరీ లోపల బీటీ రోడ్ నిర్మాణం, డ్రైనేజీ నిర్మాణం వేగం పెంచాలని ఇంజనీరింగ్ అధికారులకు తెలిపారు. రోడ్ వెంబడి చెట్ల పొదలు తొలగించాలి. పబ్లిక్ మీటింగ్ ప్లేస్ సంబం ధించి జంగల్ క్లియరెన్స్ తీసుకోవాలి. పబ్లిక్ మీటింగ్ కి వివిధ జిల్లాల నుండి ప్రజల సమీకరణ కోసం వాహనాల ఏర్పాటు, ఫ్యాక్టరీ దగ్గర పార్కింగ్ కోసం స్థల అన్వేషణ, ఫ్యాక్టరీ ఆవరణ లో పొదలను తొలగించాలని తెలిపారు. ప్రారంభానికి సంబంధించిన వేగంగా పనులను పక్కా ప్రణాళికలతో పగడ్బందిగా సిద్ధం కావాలని ఆయిల్ ఫైడ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి స్వరూప రాణి, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, ఆయిల్ ఫామ్ ఇంజనీర్లు తదితరులు ఉన్నారు.

## నులి పురుగుల నివారణతో మెరుగైన ఆరోగ్యం కలెక్టర్

**- ఆరోగ్య పరిరక్షణ కు ఆల్బెండజోల్ మాత్రలు.**

**-విద్యార్థినీ లివిద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.**

**-పౌష్టికాహారం తీసుకోవాలి, - జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,**





**మెదక్ జిల్లా ప్రతినిధి**

**ఆగస్టు11:నవ భారత్**

విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవులు (పరాన్న జీవులు) నులి పురుగులను నిర్మూలించడం అత్యంత ప్రాధాన్యత అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్బంగా మెదక్ జిల్లా కేంద్రంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల / కళాశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేశారు. ఈసందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..పేగుల్లో ఏర్పడే నులిపురుగుల వల్ల పిల్లల ఎదుగుదల మందగించడం, నీరసం, రక్తహీనత, చదువులో ఏకాగ్రత కోల్పోవడం వంటి రుగ్మతలతో బాధపడతారని...వీటని నివారించేందుకు ప్రభుత్వం నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. జిల్లా లో 2,11,964 మంది విద్యార్థులకు మాత్రలను వేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. పిల్లల పొట్టల్లో నులి పురుగులు చేరితే... రక్తహీనత, ఆకలి మందగించడం, విరోచనాలు, బరువు తగ్గడం సమస్యలు లాంటివి ఎదురవుతాయని.. వీటిని నివారించేందుకు ఏడాది నుండి 19 సంవత్సరాల వరకు పిల్లలు ఆల్బెండజోల్ మాత్రలను వైద్యుల సూచన మేరకు వేసుకోవాలని కలెక్టర్ అన్నారు.అపరిశుభ్రత వల్లే నులిపురుగులు సంక్రమిస్తాయని. చేతిగోర్లను శుభ్రంగా ఉంచుకోవాలని..పరిసరాలు శుభ్రంగా పెట్టుకోవాలని విద్యార్థులకు ఈ సందర్బంగా కలెక్టర్ సూచించారు. ఆల్బెండజోల్ మాత్రలు వాడటం వల్ల కడపు లో నులిపురుగులు తగ్గిపోతాయని. వీటిని నిర్మూలించడం వల్ల రక్తహీనత నియంత్రణలోకి వస్తుందని. పోషకాహార అవసరాన్ని మెరుగుపరుస్తుదన్నారు.అనంతరం కలెక్టర్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల కళాశాలలో వంటశాల, నిత్యవసర వస్తువులు కూరగాయ, నిల్వలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా బియ్యం, ఇతర వస్తువులు భద్రపరచడంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీరామ్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ అనిలా,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి మాధురి, మలేరియా అధికారి నవ్య, ప్రోగ్రాం అధికారి హరిప్రసాద్, యూపీఎస్సీ డాక్టర్లు గౌతమ్ చారి, వినయ్ సుశీల్ , వినయ్ సుశీల్ బస్తీ దావకాన డాక్టర్లు. వంశి నారాయణ పారా మెడికల్ మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం

**-ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరించిన.. జిల్లా ఎస్పీ.**

**- ఫిర్యాది సమస్యలను విని, వారి సమస్యల తక్షణ పరిష్కారానికి కృషి చేయవలసిందిగా యస్.హెచ్.ఓ లకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**



**సంగారెడ్డి జిల్లాప్రతినిధి**

**నవభారత్ ఆగస్టు11**

సంగారెడ్డి జిల్లా పోలీస్ కార్యాల యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను ఓపికగా విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత యస్.హెచ్.ఓ. లకు ఫోన్ ద్వారా మాట్లాడి, వారి సమస్య స్థితిని అడిగి తెలుసుకున్నారు. చట్టాన్ని అమలు పరచడం ఎలాంటి అలసత్వం చూపరాదని, చట్టప్రకారం కేసులను పరిష్కరించాల్సిందిగా యస్.హెచ్.ఓ. లకు సూచనలు చేయడం జరిగింది. జిల్లా ప్రజలు తమ సమస్యకు పరిష్కారం దొరకని సందర్భంలో నిర్భ యంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా స్వచ్ఛ oధంగా జిల్లా పోలీసు కార్యాలయ సేవలను వినియోగించుకోవాలని అన్నారు. సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించేందుకు, సత్వర న్యాయం చేసేందుకు, పోలీసుశాఖ ప్రజలకు దగ్గరయ్యేలా ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలసిందిగా జిల్లా ఎస్పీ గారు సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఒక వ్యక్తికి 02 రోజుల జైలు శిక్ష

**నవభారత్ సిద్దిపేట ఆగష్టు 11.**

సిద్ధిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో చౌరస్తాలలో వాహనాలు తనిఖీ చేయగా, 05 గురు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా సోమవారం సిద్దిపేట సెకండ్ క్లాస్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి ఐదుగురికి కలసి 9,500వేల రూపాయల జరిమాన, ఒక్కరికి 02 రోజుల జైలు శిక్ష, విధించారు. 02 రోజుల జైలు శిక్ష పడిన అతని వివరాలు.బోనాల రాహుల్ తండ్రి యాదగిరి, బీడీ కాలనీ సిద్దిపేట పట్టణం. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవద్దని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## దుబ్బాకలో మాల మహానాడు వ్యవస్థాపకులు పి.వి రావుకు నివాళులు.

**-చుండూరు మృతులకు ఘన నివాళి.**



**నవభారత్ దుబ్బాక ఆగష్టు 11.**

దుబ్బాకలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దుబ్బాక మండలం మాల మహానాడు, అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు వ్యవస్థాపకులు పి.వి రావుకు, చుండూరు మృతులకు ప్రాణాలు కోల్పోయిన మాల అమర వీరులకు నివాళులుఆర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా అన్ని విధాలుగా మాలలు అణచివేతకు గురైతున్న కూడా ఆత్మగౌరవంగా బ్రతుకుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణం నడుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు, తెలంగాణ సోషల్ మీడియా రాష్ట్రకార్యవర్గ సభ్యులు కాల్వ నరేష్, ర్యాకము శ్రీరాములు, తునికి సురేష్, ఆస రాజశేఖర్, కాల్వ స్వామి, బావజీ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పల్లి మండలం హార్జ్య తండాలో ఘనంగా గిరిజన లంబాడిల తీజ్ పండుగ వేడుకలు



**నవభారత్ కొత్తగూడెం ఆగష్టు 11**

సీతారాంపురం, హార్జ్య తండాలో ఘనంగాతీజ్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గోధుమలను నానబెట్టి తొమ్మిది రోజులు బుట్టలో సహజ సిద్ధ స్వచ్ఛమైన పశువుల ఎరువుతో నింపిన బుట్టల లో గోధుమ నారును వేసి పవిత్రంగా వాగు నీళ్లను తీసుకువచ్చి ప్రతి రోజు రెండు పూటలా పెళ్ళికాని అమ్మాయిలు నీళ్లను పోసి తొమ్మిది రోజులపాటు లంబాడీల సంప్రదాయ బద్ధంగా పూజలు లయ బద్ధంగానృత్యం చేస్తూ ఎంతో ప్రేమతో ప్రకృతిని ఆరాధిస్తూ తీజ్ వేడుకలను నిర్వహిస్తారు 9వ రోజు అనగా సోమవారం తీసిన పందిరి పైనుంచి దింపి సేవాలాల్ మహారాజ్ కి మేరమ యాడిలకు కిప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మాయిలు వారి అన్నదమ్ములు పెద్దల తలపాగలలో తీజ్ ను ఉంచారు అనంతరం జీజ్ బుట్టలు తెచ్చిన సోదరీల కాళ్ళను కడిగి సోదరుడు ఆశీర్వాదం తీసుకుంటారు అనంతరం డబ్బు వాయిద్యాల నడుమ అంగరంగ వైభవంగా లంబాడీల సంప్రదాయ నృత్యాలు చేసుకుంటూ దగ్గరలోని వాగులో నిమర్జనం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ ఈఎన్టిసర్జన్ డా “ బి. స్.రావు ,న్యాయవాది ఎల్ హెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ , ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా వర్కింగ్ మోహన్ నాయక్, గూగులోతు మోతిలాల్ నాయక్ , రాములు,మాజీ సర్పంచ్ వవిజయ్ నాయక్,బిబు బాయి శుషాలీ,జమున మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవభారత్

మంగళవారం 12 ఆగష్టు 2025

# చక్రధర్ గౌడ్ ఫైటర్ కాదు చీటర్

-దొంగ లాగా వచ్చి దొంగలాగానే వెళ్ళిపోయాడు.
-అతను వెళ్లిపోవడంతో పార్టీకి పట్టుకున్న దరిద్రం పోయింది.
-కాంగ్రెస్ పార్టీలో చేరి ఎవరికి న్యాయం చేశావు,-మైనంపల్లి హన్మంతరావును విమర్శించే స్థాయి నీకు లేదు,
-పార్టీలో కుంపటి పెట్టి ఆర్టీఐ పేరిట డబ్బులు వసూలు చేశావు.
-అధిష్టానంకు తెలియడంతో ముందస్తుగా రాజీనామా చేశావు.
-నేర చరిత్ర కలిగిన నువ్వు నిజాయితీపరుడిలా మాట్లాడుతున్నావు.
-కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్న డైనమిక్ లీడర్ మైనంపల్లి హన్మంతరావు.
-ఆలకుంట మహేందర్ పై అసత్య ఆరోపణలు కేసు కోర్టులో ఉంది కోర్టు తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉంటాం, -మైనంపల్లి హన్మంతరావు పూజాల హరికృష్ణ కాంగ్రెసు నాయకులు కార్యకర్తలపై విమర్శిస్తే నిన్ను బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తాం, -సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్.



**నవభారత్ సిద్ధిపేట ఆగష్టు 11.**

అత్యంత నీచమైన నేర చరిత్ర కలిగిన చక్రధర్ గౌడ్ ఫైటర్ కాదు అని అతను ఒక పెద్ద చీటర్ అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో నాయకులు ఆలకుంట మహేందర్, ముద్దం లక్ష్మి, బొమ్మల యాదగిరి, సాకి ఆనంద్, మార్క సతీష్, కలీముద్దీన్ లతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కనీస సభ్యత్వం లేని చక్రధర్ గౌడ్ వచ్చి చేసిన లాభం ఏమీ లేదు అని కానీ పార్టీలో మాత్రం కుంపటి పెట్టారు అని అన్నారు. ఆర్టీఐ పెడుతూ పెద్ద పెద్ద వ్యాపారస్తులను బెదిరించి వారి వద్ద నుంచి డబ్బులు తీసుకున్నాడు అని అన్నారు. విషయం కాస్త మైనంపల్లి హన్మంతరావు కి తెలియడంతో అధిష్టానం దృష్టికి తీసుకెళ్లారు అని అన్నారు. మరో 2, 3 రోజుల్లో పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారని తెలియడంతో ముందుగా చీటర్ చక్రధర్ గౌడ్ రాజీనామా డ్రామా చేశాడు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో నీకు ఎవరైనా సభ్యత్వం ఇచ్చారా అని దొంగ లాగా వచ్చి దొంగ లాగే వెళ్లిపోయావు అని అన్నారు. ఉద్యోగాలను ఇప్పిస్తానని నమ్మించి ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల నుండి కుటుంబం మొత్తం డబ్బులు దోచుకున్నారు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో వర్గాలు ఉండొద్దు అని అందరినీ కలుపుకుంటూ పోవాలని ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న డైనమిక్ లీడర్ మైనంపల్లి హన్మంతరావు అన్న అని అన్నారు. పూటకు ఒక పార్టీ మారుతున్న చీటర్ చక్రధర్ గౌడ్ ఏ పార్టీ కూడా సరిగ్గా పనిచేయలేదు అని బీఆర్ఎస్ కు ఎమ్మెల్యే హరీష్ రావుకు కోవర్టు లాగా పనిచేశారు అని అన్నారు. నేత చరిత్ర కలిగిన నువ్వు మనసున్న మా మంచి నాయకుడు మైనంపల్లి హన్మంతరావు పై నిందలు మోపడం సిగ్గుచేటు అని అన్నారు. చట్టానికి లోబడే పోలీసులు పనిచేస్తారు అని ఆ విషయం కూడా తెలియని అవివేకి అని నోటికి వచ్చినట్లుగా ఏదిపడితే అది మాట్లాడితే ఊరుకునేది లేదు అని అన్నారు. మైనంపల్లి హన్మంతరావునుని కాదు కదా కార్యకర్తను విమర్శించే స్థాయి నీకు లేదు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన తరువాత బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేస్తున్నారు అని బీసీలకు 42 శాతం ఇవ్వాలని ఢిల్లీకి వెళ్లి పోరాడితే అంత బూటకం అనడానికి నీరో ఎలా వచ్చింది అని అన్నారు. నేరాలు చేసిన నీపై కేసులు ఉంటే ఆ కేసులు కొట్టివేయించాలని మైనంపల్లి హన్మంతరావు ని ప్రాధేయపడింది మర్చిపోయావా అని అన్నారు. మా నాయకుడు ఆలకుంట మహేందర్ సర్వే నంబరు 2000 లోని స్థలానికి వెళ్లి కాంపౌండ్ వాల్ కూల్చివేస్తే ఆయన తల్లి వెళ్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు అని అన్నారు. ఆ కేసు కోర్టు పరిధిలో ఉంది అని కోర్టు ఎలా తీర్పు ఇస్తే నిర్ణయానికి కట్టుబడి ఉంటామని అన్నారు.

నీ లాగా నేత చరిత్ర కలిగిన వ్యక్తులు ఎవరు కూడా లేరు అని అన్నారు. మైనంపల్లి హన్మంతరావు, పూజాల హరికృష్ణ కాంగ్రెసు నాయకులు కార్యకర్తలపై విమర్శిస్తే నిన్ను బట్టలు ఊడదీసి పరిగెత్తిస్తాం జాగ్రత్త కబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి, బొమ్మల యాదగిరి, గంప మహేందర్ రావు, దేవులపల్లి మార్గ సతీష్ గౌడ్, యాదగిరి, కౌన్సిలర్ సాకి ఆనంద్, ఆలకుంట మహేందర్, పయ్యావుల ఎల్లం, రియాజుద్దీన్, ఖలీముద్దీన్, గయాజుద్దీన్, తప్పేట శంకర్, హర్షద్ బాబు, సంతోషా, వహాబ్ అజ్మత్, సాయి ప్రతాప్, రజిని, కవిత, సన, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీల ఏర్పాటు

-కష్టపడే రైతన్నే అదృష్టవంతుడు.
-వ్యవసాయ సాగుకు జిల్లా అనుకూలం.
-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
-ఫామాయిల్ పంటతో కష్టం తక్కువ లాభం ఎక్కువ, -వ్యవసాయాన్ని పండుగగా మారుస్తున్న ప్రజా ప్రభుత్వం,-మంత్రి సీతక్క.

**ములుగు జిల్లా ప్రతినిధి/నవభారత్ ఆగస్టు 11:**

ఫామ్ ఆయిల్ పంటను సాగు చేస్తున్న రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఫామాయిల్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, అరుకాలం కష్టపడి పలు పంటలను సాగు చేస్తున్న రైతులే అదృష్టవంతులని రాష్ట్ర వ్యవసాయం, మార్కెటింగ్ , సహకారం, చేనేతలు, వస్త్రాలు శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామపంచాయతీ శివారులో 12 ఎకరాల స్థలంలో కేఎన్ బయోసైన్స్ కంపెనీ వారు ఏర్పాటు చేస్తున్న ఫామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఆయిల్ ఫేడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, రాష్ట్ర ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ సంచాలకులు, షేక్ యాస్మీన్ భాషా, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇంచర్ల గ్రామంలోని ఎం ఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ములుగు జిల్లా ఇప్పటికే పర్యాటక ప్రాంతంగా ఎంతగానో అభివృద్ధి చెందిందని, సాగునీరు పుష్కలంగా ఉండడంతో వ్యవసాయానికి అనుకూలంగా మారిందని అన్నారు. సమ్మక్క సారలమ్మ, కాకతీయ రాజులు తిరిగిన ఈ ప్రాంతానికి గొప్ప చరిత్ర ఉందని, ములుగు జిల్లా అభివృద్ధి కావడానికి మంత్రి సీతక్క ఎంతో కృషి చేస్తున్నారని కొనియాడారు. మంత్రి సీతక్క అభివృద్ధి కార్యక్రమాల కోసం ఏది అడిగినా ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు పోతున్నారని తెలిపారు. రైతులు తమకు ఉన్న భూములలో కొంత భాగాన్ని ఫామాయిల్ మొక్కల పెంపకం కేటాయించాలని, మొక్క నాటిన అనంతరం మూడు సంవత్సరాల తరవాత రైతుల ఇండ్లలో సిరులు కురిపిస్తుందని అన్నారు. జిల్లాలో కనీసం పదివేల ఎకరాలలో ఫామాయిల్ మొక్కలు పెంచడానికి జిల్లా యంత్రాంగం రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఇటీవల వెలుగులోకి వచ్చిన కర్రే గుట్టల ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతున్నదని వివరించారు. ఫామ్ ఆయిల్ గింజలను పండిస్తున్న రైతులకు ప్రస్తుతం టన్నుకు 18 వేల 52 రూపా యలు ఉండగా రైతులకు గిట్టుబాటు కలిగే విధంగా 25 వేలు పెంచడానికి చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఫ్యాక్టరీ పనులను రానున్న ఉగాది లోపు పూర్తి చేసి ప్రారంభిస్తామని అన్నారు. ములుగు జిల్లా వ్యవసాయ పంటల సాగుకు అనుకూలంగా భూములు ఉన్నాయని, రైతు పలు రకాల పంటలను సాగు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ ఫామ్ ఆయిల్ పంట సాగుకు రైతన్నకు కష్టం తక్కువగా ఉండి ఎక్కువ లాభం చేకూరుతుందని, ప్రతి రైతు ఈ పంట సాగు కోసం ప్రయత్నించాలని సూచించారు. జిల్లాలోని రైతులు గతంలో వరి, పత్తి పంట సాగు చేయడానికే ఆసక్తి కనపరిచారని, ప్రస్తుతం ఫామాయిల్ పంట సాగు చేయడానికి ముందుకు రావడం ఆశించదగ్గ విషయమని అన్నారు. ఈ పంట ద్వారా పచ్చదనంతో పరిసర ప్రాంతాలు ఉండడంతో పాటు ప్రతి సంవత్సరం లక్ష రూపాయల ఆదాయం పొందే అవకాశం రైతులకు దక్కుతుందని, 200 రూపాయలకు లభించే మొక్కను రాష్ట్ర ప్రభుత్వం 25 రూపాయలకే రైతులకు అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు ఎంత ఎక్కువ పంట సాగు చేస్తే, అంత త్వరగా ఆర్థికంగా స్థిరపడగలరు. ఒకసారి పంట పూర్తయ్యాక, కంపెనీలు ఆ పంటను నేరుగా రైతుల నుంచే కొనుగోలు చేస్తారని అన్నారు. ప్రస్తుతం వివిధ పంటలకు అధికంగా పురుగుల మందులు వాడుతున్న నేపథ్యంలో, రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశ కల్పించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని



అభివృద్ధి చేయడానికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. మహిళలు సైతం ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర ప్రభుత్వం వడ్డీ లేని రుణాలను అందిస్తున్నదని, ప్రభుత్వ హాస్టళ్లకు విజయ డైరీ ద్వారా పాలు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని అన్నా రు. రానున్న కొద్ది రోజుల్లోనే జిల్లా కేంద్రంలో ఐటీ కంపెనీ ఏర్పాటు చేయడానికి శాశ్వత భవనాలను నిర్మిస్తామని తెలిపారు. ఈ సంద ర్భంగా భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ ఫామాయిల్ పంట సాగుతూ ఎలాంటి ఇబ్బందులు ఉండవని పంట సాగు కోసం రైతులు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, గ్రంథాలయ చైర్మన్ బానోతు రవి చందర్, హార్టికల్చర్ అధికారి దండు సంజీవరావు, కే ఎన్ బయోసైన్స్ కంపెనీ ఎండి. సుధా రెడ్డి, జిల్లా, మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# 1 నుండి 19 సంవత్సరాలలోపు వారందరూ ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి

– పి.ప్రావిణ్య, జిల్లా కలెక్టర్
-పిల్లల ఎదుగుదలకు నులిపురుగుల అడ్డుపడతాయి
-నులిపురుగుల నివారణతో ఎన్నో సమస్యలు పరిష్కారం
-జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 11**

ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరూ ఆల్బెం డజోల్ మాత్రలు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో వేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ డి వార్మింగ్ డే) ను పురస్కరించుకొని పోతిరెడ్డిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపట్టిన ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ కార్యక్రమంకు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ .. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డి వార్మింగ్ డే) కార్యక్రమానికి కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు చాలా ప్రాధాన్యత ఇస్తున్నాయని తెలిపారు . నులిపురుగుల కారణంగా పిల్లల ఎదుగుదలలో ఎన్నో సమస్యలు తలెత్తుతాయన్నారు. నులిపురుగుల నివారణ కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 11వ తేదీన ( నేషనల్ డి వార్మింగ్ డే) ను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఒక సంవత్సరం వయస్సు నుండి ఒక సంవత్సరం వయసు నుండి 19 వారందరికీ వయసులోపు వారందరికీ నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. వైద్యులు ఆరోగ్య సిబ్బంది పర్యవేక్షణలో ఈరోజు ఆగస్టు 11 జిల్లాలోని అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు విద్యాసంస్థలు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలో ఒకటి నుండి 2 సంవత్సరాల లోపు పిల్లలకు సగం మాత్రను చూర్ణం చేసి నీటిలో గాని పాలలో గాని కలిపి మాత్రలు వేసుకునేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు మూడు సంవత్సరాల వారికి ఒక మాత్ర చూర్ణం చేసి నీటిలో కలిపి ఇచ్చేలా ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ తెలిపారు . ఒకటి నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలందరూ వైద్యుల పర్యవేక్షణలోనే ఈరోజు మాత్రలు వేయనునట్లు తెలిపారు . నులిపురుల వల్ల అనేక రకాల ఆరోగ్య సమస్యలు తలెత్తాయని వాటి నివారణ కోసం తప్పనిసరిగా ఈ మాత్రలు వేసుకోవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. నులిపురుగుల సమస్య కారణంగా ఆహారం ఎంత తీసుకున్నప్పటికీ బరువు పెరగకపోవడం, పోవడం లాంటి సమస్యలు అనేకం తలుస్తుతాయన్నారు ఈ సమస్యల నివారణ కోసం. పరిశుభ్రత చర్యలు పాటించడం, సరైన పౌష్టికాహారం తీసుకోవడం, అన్నం తినే ముందు కాళ్లు



చేతులు, శుభ్రంగా కడుక్కోవడం లాంటివి చర్యలు చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు అన్నారు. ఆల్బెండజోల్ మాత్రలు వైద్యులు వైద్య సిబ్బంది పర్యవేక్షణలో మాత్రమే వేసుకోవాలని ఇంటికి తీసుకెళ్తాం అని అనకుండా వైద్యుల పర్యవేక్షణలో వేసుకోవడం మంచిదన్నారు. ఈరోజు తప్పిపోయిన పిల్లలకు రేపటినుండి 19వ తేదీ వరకు అంగన్వాడి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఇల్లు తిరిగి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం బోదకాలు నివారణ డీఈసీ మాత్రల పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అంగన్వాడీ సిబ్బంది వైద్య ఆరోగ్య సిబ్బంది ఇచ్చే మాత్రలను ప్రతి ఒక్కరు వేసుకొని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి నాగ నిర్మలఉపాధ్యాయులు ,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేస్ సంస్థ పాఠశాల విద్యార్థులకు బ్యాగులు పుస్తకాలు పంపిణీ

-గ్రేస్ సంస్థల సేవలు అభినందనీయం, -కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్.




**పాలేరు ఆగస్టు 11 (నవభారత్)**

ఖమ్మం రూరల్ మండలంలోనే ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఐదు వందల మందికి( ఎదులాపురం, పెద్దతండ , వరంగల్ క్రాస్ రోడ్, నాయుడుపేట, జలగంనగర్, మామిళ్ళగూడెం) గ్రేస్ సర్వీసు సొసైటీ ద్వారా పుస్తకాలు, స్కూల్ బ్యాగులు, పెన్నులు అందించారు. పలువురు ప్రధానోపాధ్యాలు మాట్లాడుతూ, గ్రేస్ సంస్థ చైర్మన్ జాకబ్ సేవలను కొనియాడారు. కాంగ్రెస్ నాయకులు సురేష్ నాయక్ మాట్లాడుతూ గ్రేస్ సంస్థల ద్వారా విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు బ్యాగులు పంపిణీ చేసిన గ్రేస్ సంస్థను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు మరియు సంస్థ సిబ్బంది జాన్, రెడ్డి, సతీష్ లు పాల్గొన్నారు.

# నాగులపల్లి గ్రామస్తులు సంతకాల సేకరణ

-జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకు వినతిపత్రం అందించారు

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవభారత్ ఆగస్టు 11**



సోమవారం రోజు సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన ప్రజా పాలనలో నాగులపల్లి పాఠశాల శిథిలావస్థ గురించి నాగులపల్లి గ్రామ ప్రజలు కలెక్టర్ ప్రావీణ్య కి గ్రామస్తులు సంతకాల సేకరణ చేసిన వినతిపత్రంను అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కలెక్టర్ కి పాఠశాల స్థితి గతుల మా పిల్లలు బడికి పోవాలంటే భయం భయంతో బడికి వెళ్తున్నారు బడి ఎప్పుడు కూలిపోతుందో అని భయంతో బిక్కి బిక్కిమంటూ చదువుతున్నారు గురించి వివరించడం జరిగింది అని,50 మంది విద్యార్థులు భయం భయంతో పాఠశాల కు వస్తున్నారు అని, కనీసం టాయిలెట్ సౌకర్యం లేదని వివరించారు. అనంతరం కలెక్టర్ స్పందించి , డీఈవో కి త్వరలో నివేదిక అందచేయాలని సూచించారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పద్మారావు,రాజు,శివనంద్ గౌడ్,నగేష్,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ కాలనీ భూములపై విచారణ చేపట్టాలి

-అధికారులు స్పందించకుంటే నిరసన దీక్ష చేపడతాం
-జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**నవభారత్ కొత్తగూడెం ఆగస్టు 11**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని రామవరం ఇందిరమ్మ కాలనీలో భూములలో జరుగుతున్న నిర్మాణాలపై,జరుగుతున్న అక్రమ లావాదేవీలపై సమగ్ర విచారణ చేపట్టాలని,భూములను ఆక్రమించుకొని భూదందా చేస్తున్న నాయకులపై చర్యలు తీసుకోవాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కు సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా పిర్యాదు చేశారు.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కంటే ముందు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జీకే ఓపెన్ కాస్ట్ బొగ్గుగని విస్తరణలో భాగంగా 7ఇంక్లైన్ లో ఇల్లులు కోల్పోయిన సుమారు 1060 మందికి ఇందిరమ్మ పథకం ద్వారా స్థలాలు కేటాయించడం జరిగిందని ఆ తరువాత కాలక్రమేనా నిధులు సరిపడా రాక,సరైన మౌళిక వసతులు లేక నిర్మించుకున్న ఇళ్ళలోకి జనాలు రాక అసంపూర్తిగా వదిలేసిన గృహాలు చాలా ఉన్నాయన్నారు.తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఇందిరమ్మ పథకం రద్దుతో లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసుకోకపోవడంతో భూములను ఇటీవల కాలంలో కొంతమంది మాజీ ప్రజాప్రతినిధులు,రాజకీయ నాయకులు దళారీల అవతారమెత్తి అమ్మకాలు చేస్తున్నారని ఆరోపించారు.అధికారులు తక్షణమే స్పందించి అక్రమ నిర్మాణాలు జరుగకుండా,అమ్మకాలు జరగకుండా చూడాలని లేని యెడల పార్టీ ఆధ్వర్యంలో పెద్దయెత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,పూణెం మురళి,గజ్జెల శంకర్,సిద్దు తదితరులు పాల్గొన్నారు

# మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి రావు కు నివాళులు అర్పించిన తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు కాల్వ నరేష్



**నవభారత్ దుబ్బాక ఆగష్టు 11.**

మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పి.వి రావు చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర సోషల్ మీడియా కార్యవర్గ సభ్యులు కాల్వ నరేష్, తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పొలిటి బ్యూరో చైర్మన్ ఆర్ శ్రీరాములు, చుండూరు మృతుల ఘటన నేటికి 40 సంవత్సరాలు పూర్తి సందర్భంగా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. దుబ్బాక నియోజకవర్గ లిపట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దుబ్బాక మండల మాల మహానాడు, మండల అంబేద్కర్ కుల సంఘాల ఆధ్వర్యంలో మహానాడు వ్యవస్థాపకులు పి.వి రావుకి, చుండూరు మహావీరుల మృతులకు ప్రాణాలు కోల్పోయిన మాల అమర వీరులకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగ పరంగా అన్ని విధాలుగా మాలలు అణచివేతకు గురైతున్న కూడా ఆత్మగౌరవంగా బ్రతుకుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణం నడుచుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తునికి సురేష్, ఆస రాజశేఖర్, కాల్వ స్వామి, బావజీ రమేష్, అస రాజు, కీసరి శీను తదితరులు పాల్గొన్నారు.

# సివిల్స్‌లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలి

**అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది -మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము**

**ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం -చరిత్రలో నిలిచిపోయే సివిల్స్ అధికారులుగా నిలవాలి**

**నవభారత్ కొత్తగూడెం ఆగస్టు 11**

ప్రజా భవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్‌హాజరైన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు సివిల్స్ లో తెలంగాణ నుంచి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులు ఎంపికవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఆయన ప్రజాభవన్ లో సింగరేణి ఆధ్వర్యంలో మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మానవ వనరులు అతి ముఖ్యమైనవి అవి బలమైన పెట్టుబడులని, ఆ మానవ వనరులను సానబట్టి వజ్రాలుగా తయారు చేస్తే సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతారని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఆలోచన చేసి సివిల్స్ కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఎంతో కొంత సాయం చేస్తే వారు లక్ష్యం సాధించేందుకు ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం చేపట్టినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. సివిల్స్ సాధించేందుకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అన్ని విధాలుగా సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. అభ్యర్థులకు మనో ధైర్యం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా రెండో సంవత్సరం ఈ కార్యక్రమం చేపట్టిందని డిప్యూటీ సీఎం తెలిపారు. మెయిన్స్ కు ఎంపికైన 180 మందికి ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున అందిస్తున్నాము. ఇంటర్వ్యూ కి ఎంపికైన వారికి కూడా లక్ష ఆర్థిక సాయం, ఢిల్లీలో వసతులు కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. మొదటి సంవత్సరం 148 మందికి ఆర్థిక సహాయం అందించగా పదిమంది సివిల్ సర్వీసెస్ కి ఎంపికయ్యారని వివరించారు.ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టడంలో బ్యూరోక్రసీ పాత్ర కీలకం, ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి సివిల్ సర్వీసెస్ ద్వారా అవకాశముంటుంది. వేలాది మంది రాష్ట్రంలో పనిచేసినా ఎస్.ఆర్ శంకరన్, పార్థసారథి, మాధవరావు వంటి కొద్ది మంది పేర్లు మాత్రమే జనం గుండెల్లో నిలిచిపోయారు అని అన్నారు. నిబద్ధతతో సేవలందిస్తే ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి స్థాయిలో ప్రజలకు చేరవేస్తేనే ప్రభుత్వాలు ఆశించిన లక్ష్యాలు నెరవేరుతాయి అన్నారు. అధికారుల్లో చిత్తశుద్ధి లోపిస్తే ప్రభుత్వ లక్ష్యాలు ఎంత గొప్పగా ఉన్నా ఫలితం ఉండదు అన్నారు. ఎస్.ఆర్ శంకరన్ సాంఘిక సంక్షేమ శాఖలో సెక్రటరీగా ఉన్నప్పుడు చేపట్టిన కార్యక్రమాలు ప్రజల జీవన స్థితిగతులు మార్చడానికి ఉపయోగపడ్డాయి అన్నారు. 45 వేలకు పైబడి ఉన్న సింగరేణి కార్మికులు సింగరేణి సంస్థను బతికిస్తూ పరోక్షంగా లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. మీ ప్రయత్నంలో, విజయం సాధించే క్రమంలో సింగరేణి కార్మికుల ఆశీస్సులు మీకు ఉంటాయని డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని వీటిలో స్కిల్ డెవలప్మెంట్ యూనివర్సిటీ వంటివి ఉన్నాయని, రాష్ట్రం నుంచి ఎక్కువ మంది సివిల్స్ కు ఎంపికైతే రాష్ట్రానికి ఎంతో మేలు కలుగుతుంది అన్నారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకం గొప్ప ఆశయంతో జరుపుతున్నామని, ఈ పథకం సహాయంతో సివిల్స్ లో విజయం సాధించి, పరిపాలన విభాగంలో అంకితభావంతో పనిచేయాలని కోరారు. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ పేద ఇంటి పిల్లలు కూడా సివిల్స్ లో విజయం సాధించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మార్గనిర్దేశంలో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం



చుట్టామన్నారు. సివిల్స్ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఆర్థిక ఇబ్బందుల గురించి ఆలోచించకుండా లక్ష్య సాధన పైనే పూర్తి దృష్టి సారించడం కోసం ఒక్కొక్కరికి లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఎక్కువ మంది ప్రిలిమ్స్ లో ఉత్తీర్ణత సాధించి, లక్ష రూపాయల నగదు ప్రోత్సాహకం అందుకోవటం ఆనందంగా ఉందన్నారు. 30 మంది సివిల్స్ విజేతలకు మెమెంటోల బహూకరణకాగా 2024లో తెలంగాణ ప్రాంతం నుండి సివిల్స్ విజేతలైన 30 మందికి ఈ సందర్భంగా మెమెంటోలను బహూకరించారు. వీరిలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద లబ్ధి పొందిన అభ్యర్థుల్లో వరంగల్ కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని సివిల్స్ లో 11వ ర్యాంక్ సాధించడంపై ముఖ్య అతిథులు తమ అభినందనలు కురిపించారు. అలాగే ఫారెస్ట్ సర్వీసెస్ కి ఎంపికైన నలుగురికి, ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంపికైన ఇద్దరికి కూడా ఈ సందర్భంగా జ్ఞాపికలను అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన మాక్ ఇంటర్వ్యూల ద్వారా లబ్ధి పొందిన కర్ణాటక నుంచి ఒక్కరు, మహారాష్ట్ర నుంచి ఒకరికి జ్ఞాపికలను అందజేశారు.

**సమాజ సేవా కార్యక్రమాలలో సింగరేణి భేష్**

ఎమ్మెల్యేల ప్రశంస రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకంతో పాటు సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో అనేక సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తుందని. విద్య, ఉపాధి అవకాశాల పెంపుదలకు కంపెనీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు గడ్డం వినోద్, గండ్ర సత్యనారాయణ, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కనీస వేతనాల అమలు కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులు ప్రశంసించారు. కార్యక్రమంలో ఇంకా సింగరేణి సంస్థ డైరెక్టర్లు డి సత్యనారాయణ రావు, ఎల్వీ సూర్యనారాయణ, కే వెంకటేశ్వర్లు, గౌతమ్ పొ ట్రు, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్.డి.ఎం.సుభానీ, అధికార సంఘం నాయకులు లక్ష్మీపతి గౌడ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# 16,17 తేదీల్లో సిపిఎం జాతీయ కార్యాదర్శి ఎంఎ బేబి, రాజ్యసభ పక్ష నేత జాన్ బ్రిటస్ పర్యటన

## : కార్యక్రమాన్ని జయప్రదం చేయండి సిపిఎం రాష్ట్ర నేత కె.లోకనాథం



**(చింతూరు,నవభారత్,ఆగష్టు 11)**

పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాల్లో, పునరావాస కాలనీల్లో 16,17 తేదీలు రెండు రోజుల పాటు సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యాదర్శి ఎం.ఎ బేబి, సిపిఎం రాజ్యసభ పక్ష నేత జాన్ బ్రిటస్ లు పర్యటించనున్నట్లు, ఆ పార్టీ రాష్ట్ర కార్యాదర్శివర్గ సభ్యులు కె. లోకనాథం వెల్లడించారు. సోమవారం వి.ఆర్.పురం మండలం, రేఖపల్లి గ్రామంలోని బొప్పిన.భీమయ్య భవనంలో, సిపిఎం జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు మర్లపాటి.నాగేశ్వరరావు అధ్యక్షతన ఆ పార్టీ జిల్లా కమిటి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లోకనాథం పాల్గొని, పర్యటన వివరాలను తెలిపారు. పార్టీ జాతీయ నాయకులు పాల్గొంటున్న ఈ పర్యటనలో పార్టీ శ్రేణులు,నిర్వాసిత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, పర్యటనను జయప్రదం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. పర్యటనలో పోలవరం నిర్వాసిత గ్రామలలో పరిస్థితులు, కాలనీలలో ఉన్న సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందన్నారు. తద్వారా రానున్న రోజుల్లో పోలవరం నిర్వాసితుల సమస్యను జాతీయ స్థాయిలో తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. 16 వ తేదీన దేవీపట్నం మండలంలో, 17 తేదీన వి.ఆర్. పురం, కూనవరం, ఎటపాక, చింతూరు, మండలాల్లో పర్యటిస్తారని చెప్పారు. సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యాదర్శిగా ఎన్నికైన తరువాత తొలిసారిగా పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాల్లో పర్యటించటానికి వస్తున్న ఎం.ఎ బేబి, సిపిఎం రాజ్యసభ పక్ష నేత జాన్ బ్రిటస్ లకు ఘన స్వాగతం పలికి, పర్యటనను విజయవంతం చేసే పనిలో ఆ పార్టీ నాయకులు, కార్యాకర్తలు నిమగ్నమయ్యారు.

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యాదర్శి బొప్పిన.కిరణ్, పార్టీ జిల్లా కార్యాదర్శి వర్గ సభ్యులు సున్నం.రాజు, జిల్లా కమిటి సభ్యులు, మేకల .నాగేశ్వరరావు, పుల్లి.సంతోష్ కుమార్, ఐ.వి. సీతారామయ్య, సురేష్, నాగమణి, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తాం

**బాధితులు నేరుగా వచ్చి పరిష్కారం పొందండి,**

**ప్రజావాణిలో 21 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పి మహేందర్ రెడ్డి,**

**మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 11: నవ భారత్,**



పోలీస్ శాఖ దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని, ఫిర్యాదుదారులు నిర్భయంగా వచ్చి తమ సమస్యలు చెప్పుకోవచ్చని,మెదక్ జిల్లా ఎస్పి డివి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని, మాట్లాడుతూ ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్చందంగా పోలీసు సేవల్ని వినియోగించు కోవాలన్నారు.తమ సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందన్నారు.ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలిపారు.

# గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నవభారత్ నల్లగొండ జిల్లా ఆగస్టు 11**



ప్రజల సౌకర్యార్థం ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 52 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు.

# నేర నియంత్రణలో మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు

## నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలి : జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్

**నవభారత్ నల్లగొండ జిల్లా ఆగస్టు 11**

నేర నియంత్రణలో బాగంగా మహిళా పోలీస్ సిబ్బంది అన్ని విధులు నిర్వర్తించడానికి సిద్ధంగా ఉండాలనీ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు.జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో పని చేస్తున్న మహిళా పోలీసు సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.పోలీస్ స్టేషన్ లో నిర్వహిస్తున్న డ్యూటీలు, వారికి ఎదురయ్యే సమస్యలు, పురుష సిబ్బందితో సమానంగా విధులు నిర్వర్తిస్తే ఎదురయ్యే సమస్యలు,కుటుంబ తరుపున సమస్యల పై అడిగి తెలుసుకోనీ షీ లీడ్స్ - నల్లగొండ బెలివ్స్ అనే నినాదం తో నూతన కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలిపారు.



ఈ సందర్భంగా ఎస్పి శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ మహిళ సిబ్బంది పోలీస్ స్టేషన్ లలో రిసెప్షన్, రికార్డు వర్క్, సి సి టి ఎన్ ఎస్, టెక్ టీమ్, ఇతర పోలీస్ స్టేషన్ లో విధులతో పాటు బయట డ్యూటీ లు కమ్యూనిటీ పోలిసింగ్ ప్రోగ్రాం, బ్లూ క్లోట్స్, నైట్ పెట్రోలింగ్, పిటిషన్ ఎంక్వయిరీ, కోర్ట్ డ్యూటీ, సమాన్స్, మెడికల్ డ్యూటీ, వెహికల్ చెకింగ్, క్రైమ్ డ్యూటీ లు, ఎస్కార్ట్ డ్యూటీ, ట్రాఫిక్ డ్యూటీ లు, బందోబస్త్ డ్యూటీ లు మెన్ తో సమానంగా విధులు నిర్వహించాలని సూచించారు. మహిళా సిబ్బంది కి సెల్ఫ్ డిఫెన్స్ పైన శిక్షణ ఏర్పాటు చేయాలి అని అధికారులకు సూచించారు.ఈ సమావేశం ఏఎస్పి మౌనిక ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్.బి సీఐ రాము, డబ్యూ పి ఎస్ సీఐ కరుణాకర్, ఆర్ఐ సంతోష్,సబ్ ఇన్స్పెక్టర్ లు, మహిళ సిబ్బంది పాల్గొన్నారు.




విలేకరులు కావలెను.

నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక గత 15 సం॥ లుగా పాఠకుల ఆదరాభిమానాలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి దినదినాభివృద్ధి చెందుతూ 16 సం॥లో అడుగు పెట్టి, ప్రతిరోజూ కొన్ని లక్షల మంది వీక్షిస్తున్న నవభారత్ జాతీయ తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో రిపోర్టర్‌గా పని చేయుటకు అనుభవజ్ఞులైన విలేకరులు కావలెను.

నవభారత్ జాతీయ తెలుగు దినపత్రిక

జి. వెంకటేశ్వర్లు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్

సెల్: 9849128915

# 1-1-508/1/A, Gandhi Nagar, Musheerabad Hyd-20


Printer, Publisher and Owned by THOOM NIKHIL Published from: H. No:1-1-650/7/A, Gandhinager, Musheerabad, Hyderabad-500029
Printed at SRI VARUN PRINTERS & PUBLICATIONS, H.No. 1-1-562/1, Gandhi Nagar ,Hyderabad-20,T.S,RNI NO: APTEL/2009/28704 Call: 9393725726,navabharathdaily@gmail.com